మిర్చియార్డు డైరెక్టర్ విజయమాధవికి ఘన సన్మానం

విశాలాంధ్ర-గుంటూరు : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీ అర్చన కల్చరల్ అకాడమీ, వైఎస్సార్‌సీపీ గుంటూరు నగర మహిళా అధ్యక్షురాలు, సోషల్ వెల్ఫేర్ బోర్డ్ రాష్ట్ర డైరెక్టర్ గనిక ఝాన్సీ రాణి ఆధ్వర్యంలో గుంటూరు మిర్చియార్డు డైరెక్టర్ కొప్పుల విజయ మాధవిని పట్టు శాలువా, పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఆమెకు పట్టు చీరను బహుకరించారు. అనంతరం పేద మహిళలకు చీరెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ రాష్ట్ర డైరెక్టర్ ఈవూరి వనజాక్షిరెడ్డి, నాస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెల సత్యవతి, గుంటూరు అన్నదాన సత్రం డైరెక్టర్ దుర్గాదేవి, వైసీపీ గుంటూరు జిల్లా మహిళా కార్యదర్శి జొన్నలగడ్డ రత్నకుమారి, నాయకురాలు సానమాధవి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ కేతావత్ రవీంద్ర నాయక్, ఆంధ్రప్రదేశ్ గౌడ్ సంఘం స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షుడు మట్టా ఉమామహేశ్వరరావుగౌడ్, శ్రీ అర్చన కల్చరల్ అకాడమీ సభ్యులు పాల్గొన్నారు.

మహిళ సమాజానికి జీవనాడి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఆకాశంలో సగభాగంగా, శక్తికి విద్యకు చదువుకు అధినాయకులు అయిన వారు స్త్రీలే అని కార్ప్ డైరెక్టర్ ఎం. స్వర్ణలతా దేవి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శుక్రవారం స్థానిక సంతోష్ నగర్ కార్ప్స్ ఆర్నల్డ్ పౌలస్ ఆడిటోరియంలో క్రైస్తవ మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సమాజంలో విద్యాపరంగా, ఆర్థిక పరంగా మహిళలే వెనుకబడి ఉన్నారన్నారు. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడగలిగి సమాజంలో పురుషులు అనుభవిస్తున్న హక్కులు సమానంగా అనుభవించాలి అనే ఆలోచనతో ఉద్భవించినదే ఈ మహిళా దినోత్సవం అని అన్నారు. సమాజంలో మహిళలపై అత్యాచారాలు ఎక్కువైనాయని, ఆడపిల్లలను పని పిల్లలుగా మారుస్తున్నారని, ఈ విధానం అంతరించి పోవాలంటే ప్రతి మహిళ చదువుకోవాలన్నారు. తమ సంస్థ మహిళ విద్యను ప్రోత్సహిస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కళాశాల విద్యార్థులు మంచిగా చదువుకొని జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలని ఆమె ఆకాంక్షించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాలల కరస్పాండెంట్ యం.సత్యవాణి, కళాశాల ప్రిన్సిపల్ దీనమ్మ, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంతి మాట్లాడుతూ పట్టుదలతో చదివి జీవితంలో గొప్ప స్థానంలో నిలబడాలని కోరారు. జ్యోతి, సరోజిని, మేరీ, ఝాన్సీ, కవిత, స్వాతిక, విద్యార్థులు పాల్గొన్నారు.

దుర్గమ్మకు మంగళగిరి చేనేత పట్టు వస్త్రాలు సమర్పించిన మార్కండేయ వంశీకులు

విశాలాంధ్ర-మంగళగిరి : మహాశివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించు కొని బెజవాడ శ్రీ కనకదుర్గ అమ్మవారికి శ్రీ శివభక్త మార్కండేయ వంశీకులు శుక్రవారం చేనేత పట్టు వస్త్రాలను సమర్పించారు. మంగళ గిరిలో భక్త మార్కండేయ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేనేత మగ్గాలపై వారంరోజుల పాటు భక్తిశ్రద్ధలతో ఈ వస్త్రాలను ప్రత్యేకంగా తయారుచేశారు. మహాశివరాత్రి సందర్భంగా జరిగే శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవానికి శివభక్త మార్కండేయ వంశీకులు చేనేత పట్టు వస్త్రాలు సమర్పించటం ఆనవాయితీగా వస్తుంది. ఈ సంవత్సరం ప్రధాన కైంకర్యపరులుగా మార్కం డేయ ట్రస్ట్ వ్యవస్థాపక సభ్యులు గంజి చిరంజీవి-రాధ దంపతులు, చిల్లపల్లి శ్రీనివాసరావు-గౌరీ దంపతులు అమ్మవార్లకు అయ్యవార్లకు చేనేత కళ్యాణ వస్త్ర నివే దన చేశారు. మార్కండేయ ట్రస్ట్ చైర్మన్ దామర్ల వెంకట నరసింహ ఆధ్వర్యంలో సభ్యులు పవిత్ర నేత పట్టువస్త్రాలు, పసుపు కుంకుమ, గాజులు, విభూది, ఫల పుష్పాలు తదితరాలను 11 సాంప్రదాయ వెదురు పళ్లెములలో తలపై పెట్టుకుని ఆలయానికి విచ్చేశారు. వీరికి దేవ స్థానం ట్రస్టు బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వహణ అధికారి కేఎస్ రామరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో వ్యవ స్థాపక మేనేజింగ్ ట్రస్టీలు చిల్లపల్లి మోహనరావు, ట్రస్ట్ సభ్యులు గుత్తికొండ ధనుంజయ రావు, అవ్వారు శ్రీనివాసరావు, బిట్రావేణు దంపతులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. చేనేత వస్త్రాలను భక్తి శ్రద్ధలతో అన్ని ఆలయా లకు అందేలా ప్రణాళిక రచించి ఏడాది కాలంలో అమలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

SUIT SUMMONS
IN THE COURT OF THE HON'BLE
III ADDL. JUNIOR CIVIL JUDGE::GUNTUR
O.S.No: 1600/2022

Between:
Canara Bank, Lam farm Branch,
Rep. by its Branch Manager - **Plaintiff**
AND
M/s. Sri Saravana Josh Kids & Mens Wear, Rep. by its Proprietrix Naraharisetty Vijaya, & Another - **Defendants**
To,
D-1: **M/s. Sri Saravana Josh Kids & Mens Wear,** Rep. by its Proprietrix Naraharisetty Vijaya, W/o. Rajasekhar,
D-2: Naraharisetty Vijaya, W/o. Rajasekhar, Proprietrix of M/s. Sri Saravana Josh Kids & Mens Wear, Both are residing at Door No. 9-10-69, Near Ranga Statue, Donka Road, Kolhapet, Guntur.

పై నెంబరు దావాలో 1&2 ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు **Substitute Service** ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:20-03-2024న ఉ.గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది:20-03-2024

ఆత్మకూరి ప్రేమసాయి,
వాది తరపు అడ్వకేట్, 6/13 బ్రాడీపేట,
గుంటూరు, సెల్: 94926 88463

బహిరంగ ప్రకటన

గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం & గ్రామము కాపురస్తుడు **లేటు పాగోలు కోటేశ్వర రావు గారి కుమారుడు చిన శ్రీనివాస్** అనే నేను **ది:31-07-1999**న పెదకాకాని యస్.ఆర్.ఓ.నందు దఖలు దస్తావేజు **నెం: 1490/1999** గా నా పేరుతో దఖలు పొందిన దస్తావేజును పెదకాకాని యస్.ఆర్.ఓ.నందు పని నిమిత్తము వెళ్ళుతూ, పెదకాకాని సెంటరులో జిరాక్స్ నిమిత్తము **ది:02-03-2024**న వెళ్ళిన సందర్భములో ఎక్కడో జారి పడిపోయినది. ఆ చుట్టూ ప్రక్కల ఎంతవెతికినను దొరకలేదు. కావున సదరు దస్తావేజు ఎవరికైన దొరికిన యెడల నాకు అందజేసినవారికి తగిన బహుమతి ఇవ్వబడును. అట్లుగాక ఎవరైన సదరు దస్తావేజును దుర్వినియోగపరచిన యెడల నేను తీసుకొను చట్టపరమైన సివిల్ & క్రిమినల్ చర్యలుకు బాధ్యులు అవుదురు.

పాగోలు చిన శ్రీనివాస్,
తండ్రి. లేటు కోటేశ్వరరావు,
పెదకాకాని (మం& గ్రామము),
గుంటూరు జిల్లా, సెల్: 9290090919

అత్యాచారాల నుంచి మహిళలకు రక్షణ కల్పించండి

- ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సంగిరెడ్డి వాణి

విశాలాంధ్ర-గుంటూరు : పాలకపక్షాలు మహిళా రక్షణ కోసం ఎన్ని కొత్త కొత్త చట్టాలు తీసుకు వచ్చిన మహిళలు, ఆడపిల్లలపై అత్యాచారాలు అడుగడుగున జరుగుతూనే ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సంగిరెడ్డివాణి ఆందోళన వ్యక్తం చేశారు. బలమైన, కఠిన చట్టాలు తీసుకువచ్చి అత్యాచారాల నుంచి మహిళలను రక్షించాలని ఆమె కోరారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుంటూరు మల్లయ్యలింగం భవన్ వద్ద ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య పతాకాన్ని సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సంగిరెడ్డి వాణి శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం సమాఖ్య జిల్లా కార్యదర్శి రెంటాల కుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంగిరెడ్డి వాణి ప్రసంగిస్తూ దేశంలో, రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, మనువాద రాజకీయాలను ప్రతిఘటిద్దామని, మహిళల హక్కులను రక్షించుకుందామని ప్రతిన బూనారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య నగర కార్యదర్శి గుండె బోయిన లక్ష్మి, మేరుగ నాగలక్ష్మి, నాయుడు గంగా దేవి, సి.విజయలక్ష్మి, నాగేంద్రం, రమాదేవి, ఫ్లోరెన్స్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా చైతన్యంతోనే సమాజాభివృద్ధి

విశాలాంధ్ర-గుంటూరు : అన్ని రంగాలలో చైతన్యంతో మహిళలు ముందడుగు వేసినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని జనసాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బి.అరుణ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏపీటీఎఫ్ గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కొరిట పాడులోని ఓరియంటల్ హైస్కూల్‌లో ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి.పార్వతి అధ్యక్షతన మహిళ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో బి.అరుణ మాట్లాడుతూ శ్రామిక మహిళా దినోత్సవం నాడు మహిళల సాధికారత ఏమిటో చర్చించుకోవాలన్నారు. అవకాశాలు అందిపుచ్చుకుని అన్ని రంగాలలో మహిళలు ముందడుగు వేయాలన్నారు. 1908 సంవత్సరంలో న్యూయార్క్ నగర నూలు మిల్లు కార్మికులు నిర్వహించిన స్ఫూర్తితో మన హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేసి సాధించాలన్నారు. 100 సంవత్సరాల క్రితం మానవ హక్కులు లేని రోజుల్లో మహిళల హక్కులు ఊహించుకోలేమన్నారు. ఇంత సాధించిన ఇప్పటికి మహిళలు గృహం దగ్గర నుంచి కార్యాలయంలలో పనిచేసే చోట వివక్షకు గురి అవుతూనే ఉన్నారన్నారు. ఏపీటీఎఫ్ ఎన్టీఆర్, కృష్ణా జిల్లా అధ్యక్షులు, రచయిత వి.రాధిక ప్రసంగించారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో బి.మల్లీశ్వరి, డి.నాగభారతి, టి.రామలీల, కె.బసవలింగారావు, మహమ్మద్ ఖాలీద్, పి.నాగసి విన్నారాయణ, జి.దాస్, కె.రమేష్, లక్ష్మాన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-పెదకాకాని : అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా పెదకాకానిలో మహిళా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మహిళా సంఘం చైర్మన్ పి.పద్మావతి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న గుంటూరు జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి రెంటల కుమారి, కె.విజయ లక్ష్మిలు మాట్లాడుతూ మహిళల పట్ల జరుగుతున్న అన్యాయాలు, ఆకృత్యాలపై పోరాటాలు నిర్వహిస్తూ నేడు పురుషులతో సమా నంగా మహిళలు ఉద్యోగాలు చేసుకుంటూ కుటుంబ పోషణ జరుపుకుంటూ అభివృద్ధి చెందుతున్నారని అన్నారు. స్త్రీ సమాజంలో తల్లిగా, చెల్లిగా, భార్యగా తనవంతు కర్తవ్యాలను నిర్వర్తిస్తూ కుటుంబ బాధ్యతలు మోస్తూ ఈరోజు నడివీధిలో తిరగాలంటే భయపడే భయానక పరిస్థితులు ఏర్పడ్డాయని, వీటన్నిటిని మహిళలు అధిగమించి చట్టసభలలో 33 శాతం రిజర్వేషన్లు కల్పించే అంతవరకు పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అనంతరం పి.కృష్ణకుమారి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమ ంలో జనసేన నాయకులు వడ్రానం మాణిక్యబాబు, సీపీఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, ప్రియాంక, గంగాదేవి, దేవిక తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి పట్టణ, పరిసర ప్రాంతాలలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాలు విస్తృతంగా జరిగాయి. తెనాలి శాసన సభ్యులు అన్నాబత్తుని శివ కుమార్ మహిళా దినోత్సవ కార్యక్రమాలలో పాల్గొని మహిళా హక్కులను గురించి, మహిళల ప్రాధాన్యత గురించి, వారికి చెందిన పథకాల గురించి వివరించారు. స్త్రీ, పురుషులు ఎక్కువ తక్కువ అనే తారతమ్యాలు లేకుండా వుండాలన్నారు. నేటి సమాజంలో స్త్రీలు పురుషుల తోపాటు అన్ని రంగాలలో సమానంగా ప్రావీణ్యం సంపాదించి ముందంజలో వున్నారని చెప్పారు. ఈ ప్రభుత్వం స్త్రీల రక్షణ కోసం విశేషంగా కృషి చేస్తుందని చెప్పారు. కార్యక్రమాలలో తెనాలి చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెనాలి : మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో పెద్ద ఎత్తున పాల్గొన్నప్పుడే దేశ సమగ్రత, సంపూర్ణాభివృద్ధి, ప్రపంచ సంక్షేమం, శాంతి సౌభాగ్యాలు సాధ్యమవుతాయని ఇండియన్ సొసైటీ ఫర్ కల్చరల్ కో-ఆపరేషన్ అండ్ ఫ్రెండ్‌షిప్ (ఇస్కఫ్) జిల్లా ఉపాధ్యక్షురాలు బెజ్జంకి నాగమణి చెప్పారు. తెనాలి గాంధీనగర్ ఇస్కఫ్ హాలులో ఇస్కఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో ఆమె సందేశమిచ్చారు. సభకు ఇస్కఫ్ జిల్లా నాయకురాలు శ్రీదేవి అధ్యక్షత వహించారు. నాగమణి మాట్లాడుతూ, స్త్రీల పట్ల కనబరిచే అన్ని విధాల వివక్ష నిర్మూలనకు 1979 డిసెంబరు 18న ఐక్యరాజ్య సమితి ఆమోదించిం దని గుర్తు చేశారు. 100 దేశాలు నిబంధనలకు కట్టుబడి వుండేందుకు అంగీకరించాయన్నారు. నేడు అనేక రంగాలలో మహిళలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నారని, ఇది శుభపరిణామమని అన్నారు. వ్యవసాయం నుండి అంతరిక్షం వరకు అన్ని రంగాలలో స్త్రీలు సమున్నత స్థానాలలో విశేష కృషి చేస్తున్నారని చెప్పారు. సరైన అవకాశాలు ఇస్తే మహిళలు మరింత అభివృద్ధిని సాధిస్తారన్నారు. ఆ నేపథ్యంలో మహిళలు సమైఖ్యతతో ఉద్యమాలు నిర్వహించి మహిళా సాధికారిత సాధించుకోవాలని, మహిళా సంఘాలు పురోగమించాలని అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆశిద్దామని అన్నారు. ఇస్కఫ్ ద్వారా మహిళా విభాగం ఏర్పాటు చేసి ప్రపంచ విశేషాలను అందరూ తెలుసుకోవాలని చెప్పారు. కార్యక్రమములో కొర్రపాటి నగరాజ కుమారి, విమల, విజయలక్ష్మి, విజయదుర్గ, అనూష, మాట్లాడారు.

మురుగుడును కలిసిన రోశయ్య

విశాలాంధ్ర-మంగళగిరి : వైసీపీ గుంటూరు నియోజకవర్గ పార్లమెంట్ సమన్వయకర్త కిలారి రోశయ్య మంగళగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మురుగుడు లావణ్యను వారి నివాసంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. రోశయ్య మాట్లాడుతూ మంగళ గిరి అసెంబ్లీ సీటు వైసీపీ తరఫున మురుగుడు లావణ్యకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సీటు కేటాయించడం శుభసూచకమని అన్నారు. మహిళలకు వైఎస్సార్‌సీపీలో గౌరవం ఉంటుందని అన్నారు. అందులోనూ బీసీ మహిళకు సీటు కేటాయించడం వైసీపీకే సాధ్యమని అన్నారు.

ఎస్టీయూ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-గుంటూరు : ఏఐఎస్టీఎఫ్(ఆల్ ఇండియా స్టేట్ టీచర్స్ ఫెడరేషన్) జాతీయ ఆర్థిక కార్యదర్శి సీహెచ్ జోసెఫ్ సుధీర్ బాబు ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా కార్యాలయంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.పెదబాబు, డీకే సుబ్బారెడ్డిలు శుక్రవారం మహిళా ఉపాధ్యాయినులను ఘనంగా సన్మానించారు. సుధీర్ బాబు మాట్లాడుతూ ఎస్టీయూ మహిళా ఉపాధ్యాయుల తరుపున నిరంతరం పోరాటం చేస్తుందని, మహిళా సాధికారత కోసం పనిచేస్తుందని తెలిపారు. ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు పెదబాబు మాట్లాడుతూ మహిళలు ప్రతి రంగంలో ముందుండాలని, వారి అన్ని విషయాల్లో ఇతరులతో పోటీ పడి తమను తాము నిరూపించుకోవాలని కోరారు. ప్రధాన కార్యదర్శి సుబ్బారెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వాలంబన కోసం నిరంతర కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాడిమళ్ళ ప్రసాద్, జిల్లా ఆర్థిక కార్యదర్శి ఎల్.వీరాంజనేయులు, రాష్ట్ర కౌన్సిలర్స్ కమతం శ్రీనివాసరావు, ఎస్‌కే బాజి తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు మజ్జిగ, ఆహారాన్ని అందజేసిన వేద సీడ్స్

విశాలాంధ్ర-గుంటూరు : మహాశివరాత్రి సందర్భంగా గుంటూరు పల్నాడు జిల్లాలలోని ప్రముఖ శైవ క్షేత్రాలు అయిన అమరావతి కోటప్పకొండ, సత్రశాల దేవస్థానాల వద్ద వేద సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్‌ల సూచనల మేరకు మంచినీరు, మజ్జిగ, పులిహోర, పెరుగన్నంలను భక్తులకు వేద సీడ్స్ మార్కెటింగ్ సిబ్బంది అందజేశారు. మండు టెండలో మజ్జిగను, ఆహారాన్ని అందజేయడం పట్ల భక్తులు చాలా ఆనం దాన్ని వ్యక్తంచేశారు. ప్రతి ఏడాది భక్తుల సౌకర్యార్థం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని, ఎక్కువ మంది భక్తులు ఈ శైవ క్షేత్రాలకు వస్తారు కాబట్టే ఆహారం, మజ్జిగను తప్పనిసరిగా అందచేస్తామని జీఎం దావులూరి నాగబాబు తెలిపారు. కార్యక్రమంలో మార్కెటింగ్ జీఎం దావులూరు నాగబాబు, పీడీఓ హెడ్ చక్రపాణి, మేనేజర్స్ సుబ్రహ్మణ్యం, రమేష్, అజార్ నాయుడు, శ్రవణ్ కుమార్, సిబ్బంది అనిల్ కుమార్, గోపి, వెంకటేష్, బ్రమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మిజోరాం గవర్నర్‌ను కలిసిన తాళ్ళ వెంకటేష్ యాదవ్

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు నగరానికి విచ్చేసిన మిజోరాం గవర్నర్ కంభంపాటి హరిబాబును గుంటూరు పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు తాళ్ళ వెంకటేష్ యాదవ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. గవర్నర్‌ను ఆయన ఘనంగా సత్కరించారు. అనంతరం పలు అంశాలపై వారు చర్చించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు గవర్నర్ శుభాకాంక్షలు తెలియజేశారు. అత్యంత పవిత్రమైన, ముఖ్యమైన ఆధ్యాత్మిక పండుగ మహాశివరాత్రి అని అన్నారు. గవర్నర్‌ను కలిసిన వారిలో తాళ్ళ వెంకటేష్ యాదవ్ మిత్ర మండలి సభ్యులు ఉన్నారు.

భక్తులకు ప్రసాదాలు పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం రాత్రి స్థానిక భగీరథ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. చక్కెర పొంగలి, పులిహోర, దద్దోజనం ప్రసాదాలు పంపిణీ చేశారు. ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు ప్రసాదాలు పంపిణీ ప్రారంభించారు. అనంతరం సాంబశివరావు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలు నుంచి మహాశివరాత్రి రోజున ప్రసాదాలు పంపిణీ చేసుకుంటూ వస్తున్నామన్నారు. ఉదయం ఆలయం ఆవరణలో మూడు వేల మందికి అన్నప్రసాద వినియోగం జరిగిందన్నారు. భవిష్యత్తులో తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధులు జుట్రు ఏడుకొండలు, కటారి విష్ణుమూర్తి, కర్నాటి శివ సత్యనారాయణ, పందేటి శ్రీనివాసరావు, కాగ్గా శ్రీను, సిహెచ్ వెంకట రంగారావు, మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యులు అన్నపరెడ్డి రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గత ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ అమలుకు కృషి చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల కోడ్ రాకముందే గత ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీని నెరవేర్చి అమలుకు కృషి చేయాలని ముస్లిం యునైటెడ్ ఫ్రంట్, ముస్లిం జేఏసీ అధ్యక్షులు మహమ్మద్ కలీమ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని డిమాండ్ చేశారు. వక్ఫ్ భూములను డిజిటల్ రీ-సర్వే చేయించి ముస్లిం సమాజాన్నికి ప్రయోగకరంగా ఉండేలా చేస్తా నన్న హామీ మేరకు నెరవేర్చ లేకపోయారని ఆవేదన వ్యక్తంచేశారు.వక్ఫ్ భూము లను వక్ఫ్ చట్ట ప్రకారం లీజ్ రూల్స్ 2014/20 ప్రకారం అద్దె ప్రాతి పదికన వక్ఫ్ సంస్థకు పెట్టగా రాష్ట్ర వక్ఫ్ పాలకవర్గం 2022, ఆగస్టు నెలలో జరిగిన పాలకవర్గ సమా వేశంలో ఏజెండాలో పొందు పరిచి ఎటువంటి నిర్ణయం తీసుకో కుండా వాయిదా వేసినట్లు తెలిపారు. వారంరోజుల్లో ఎన్నికల నోటిఫి కేషన్ 15 రోజుల్లో ఎన్నికల కోడ్ వస్తున్నా గత ఎన్నికలకు సంబంధించిన మ్యానిఫెస్టోలోని అంశమును ఇప్పటి వరకు అమలు చేయకపోవడం ఒక ఎత్తు అయితే కనీసం ఫిర్యాదు చేసి 8 నెలలు అవుతున్నా పట్టించుకునే స్థితిలో రాష్ట్ర వక్ఫ్ సంస్థ లేక పోవటంతో వక్ఫ్ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్న గౌరవం ఏపాటిదోనని ఆవేదన వ్యక్తంచేశారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

వైసీపీలో ముస్లిం మైనార్టీలకు అనేక సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్రంలో ఉన్న ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం సీ.ఎం జగన్ అనేక సంక్షేమ పథకాలు చేపట్టారని తూర్పు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి షేక్.నూరి ఫాతిమా తెలిపారు. శుక్రవారం తూర్పు నియోజకవర్గ పరిధిలో అంజుమన్ షాదీఖాన వద్ద ఉన్న రెడ్ ట్యాంక్ నందు 198.00 లక్షల వ్యయంతో క్లిసుల్ ఉలమా, జమెతుల్ ఉలమా, తబ్లిక్ జమాతులా ముస్లిం కమ్యూనిటీ హాల్‌కు ఆమె శంఖుస్థాపన చేశారు. నూరి ఫాతిమా మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి చూసి టీడీపీ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. ముస్లిం, మైనార్టీల కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంటే టీడీపీ తూర్పు ఇన్‌ఛార్జ్ నసీర్ అహ్మద్, ఆయన ముఠా నాయకులు అడ్డుకోవడం సిగ్గుమాలిన చర్య అని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా, నరసరావుపేట అసెంబ్లీ పరిశీలికులు గులాం రసూల్, ముస్లిం మైనారిటీ పెద్దలు హాజరయ్యారు.

రాజధాని మహిళా రైతుల నిరసన

విశాలాంధ్ర-తుళ్ళూరు: రాజధాని మహిళా రైతులు నిరసన తెలిపారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని తుళ్లూరు రైతు దీక్షా శిబిరంలో మహిళా రైతులు చేతులకు సంకెళ్ళ మాదిరిగా నల్లటి వస్త్రాలను కట్టుకొని మోకాళ్ళపై కూర్చొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 1543 రోజులుగా ఎలాంటి ఉత్సవాలు, పండుగలు చేసుకోకుండా దీక్షలు చేస్తుంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని, కుట్రలు, కుతంత్రాలు, నిర్బంధాలతో ఉద్యమాన్ని అణచి వేస్తుంటే మహిళా దినోత్సవం, మహా శివరాత్రి ఎలా జరుపుకుంటామని ప్రశ్నించారు. ఏకైక రాజధానిగా అమరావతిని కొనసాగించాలంటూ రైతులు, మహిళలు, రైతు కూలీలు చేస్తున్న దీక్షలు శుక్రవారం కూడా కొనసాగాయి. తుళ్లూరు, నెక్కల్లు, అనంతవరం, వెంకటపాలెం తదితర గ్రామాల్లో దీక్షలు సాగాయి. అమరావతి కార్యక్రమంలో భాగంగా కొవ్వొత్తులు వెలిగించారు.

చెప్పిన మాటకు కట్టుబడి ఉండాలి

విశాలాంధ్ర-గుంటూరు : తాము అవినీతికి పాల్పడలేదని, తమ అవినీతిని నిరూపిస్తే తాను, తన తండ్రి తూర్పు ఎమ్మెల్యే ముస్తఫా రాజకీయ సన్యాసం తీసుకుంటామని చెప్పిన మాటకు వైసీపీ తూర్పు ఇన్‌చార్జ్ నూరి ఫాతిమా కట్టుబడి ఉండాలని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు షేక్ ఉస్మాన్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ అవినీతిపై నూరి ఫాతిమా మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని అన్నారు. మీకు చిత్తశుద్ధి ఉంటే అంజుమన్ స్కూల్‌లో ఫీజులు వసూలు చేయకుండా చదువు చెప్పించాలని, అంజుమన్ సంస్థ ద్వారా ముస్లిం నిరుపేద పిల్లలకు వివాహాలు జరిపించాలని, అంజుమన్ స్కూల్‌ను ప్రభుత్వ పాఠశాలగా గుర్తింపు తీసుకురావాలని, లాల్‌జాన్ షాదీఖానా, అంజుమన్ షాదీఖానాను ముస్లిం పేద ప్రజలకు ఉచితంగా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరిఫ్, అయూబ్ పాషా, బాజీ, జానీ, మోషే తదితరులు పాల్గొన్నారు.

రైతులను నయవంచనకు గురిచేస్తున్న అధికార ప్రభుత్వం

విశాలాంధ్ర-దుగ్గిరాల : మండల కేంద్రమైన దుగ్గిరాల రైలుపేటలోని టర్మరిక్ అసోసియేషన్ హాలులో శుక్రవారం నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ మీడియా సమావేశం నిర్వహించారు. ముందుగా తమ పార్టీకి సంబంధించిన మేనిఫెస్టోను విడుదల చేసి, నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జలీల్ మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుత అధికార ప్రభుత్వం రైతులను నయవంచనకు గురిచేస్తుందన్నారు. పసుపు రైతులు అనేక కష్ట నష్టాలు చవిచూస్తుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుందని పేర్కొన్నారు. బకింగ్ హామ్ కాలువ గట్టు బాగు చేసిన దాఖలాలు ఇప్పటివరకు లేవన్నారు. మంగళ గిరి వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్తకు రాజకీయ విజ్ఞానం శూన్యమని ప్రజలు సాధకబాధులు ఆమెకు తెలియవన్నారు. వైసీపీ ఒక సామాజిక వర్గానికి నియోజకవర్గంలో టిక్కెట్ కేటాయించి మిగిలిన వర్గాలకు విస్మరిస్తుం దన్నారు. తాను నియోజకవర్గంలో నవరంగ్ కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తు న్నానని, తమ గుర్తుగా బకెట్ కేటాయించడం జరిగిందని, ప్రజలు తన అభ్యర్థిత్వాన్ని బలపరిచి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ సైదా, ఎస్సీ అధ్యక్షులు గుర్రం రామారావు, ఉమెన్ వింగ్ అధ్యక్షురాలు సయ్యద్ ఖమురున్నిసా, మైనార్టీ అధ్యక్షురాలు రిజ్వాన, ఉపాధ్యక్షులు మస్తాన్, సభ్యులు రఫీ, భాష, జానీ బేగం తదితరులు పాల్గొన్నారు.

ఇమామ్, మౌజన్‌లకు నూతన వస్త్రాలు అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి : రంజాన్ మాసం పురస్కరించుకొని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని వడ్డేశ్వరంలోని మూడు మసీదులకు ఏడుగురు ఇమామ్, మౌజన్‌లకు రంజాన్ కానుకగా నూతన వస్త్రాలు స్థానిక టీడీపీ నాయకుల ద్వారా అందజేశారు. గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఈపూరి బాబు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్‌నేత కాట్రగడ్డ మసూదన్ రావు, మద్దినేని, పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **KARNENI KRISHNAIAH** (Old Name) S/o. Karimineni Lingaiah, R/o. Door No. 2-137, Ramalayam Street, Koppuravuru Village, Pedakakani Mandal, Guntur District, A.P - 522508. I have changed my name as **KARIMINENI KRISHNAIAH** (New Name) S/o. Karimineni Lingaiah. Hereafter my name is known as **KARIMINENI KRISHNAIAH** (New Name) S/o. Karimineni Lingaiah.

బహిరంగ ప్రకటన
(ఇన్ సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసి కోడ్, 2016లోని సెక్షన్ 102 క్రింద)
మెసర్స్ ప్రిస్మాక్ బయోటెక్నిక్స్ లిమిటెడ్ - కార్పోరేట్ రుణగ్రహీతకు వ్యక్తిగత హామీదారు-శ్రీమతి నన్నపనేని చిట్టెమ్మ, రుణదాతలకు గమనిక

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా గౌరవనీయ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ వారు **మెసర్స్ ప్రిస్మాక్ బయోటెక్నిక్స్ లిమిటెడ్** కార్పోరేట్ రుణగ్రహీతకు వ్యక్తిగత హామీదారు **శ్రీమతి నన్నపనేని చిట్టెమ్మ W/o. శ్రీ వెంకట సుబ్బారావు గారి**పై దివాలా తీర్మాన ప్రక్రియ ప్రారంభించుటకు నెం. CP(IB)/331/95/HDB/2022 నందు **4 మార్చి 2024** తేదీన ఆర్డర్స్ జారీచేయడమైనది.

సంబంధిత వివరములు

1.	కార్పోరేట్ రుణగ్రహీత అనగా మెసర్స్ ప్రిస్మాక్ బయోటెక్నిక్స్ లిమిటెడ్‌కు వ్యక్తిగత హామీదారు పేర్లు	**శ్రీమతి నన్నపనేని చిట్టెమ్మ W/o. శ్రీ వెంకట సుబ్బారావు**
2.	వ్యక్తిగత హామీదారు యొక్క చిరునామా	డోర్ నెం. 9-1-12, వినాయక వీధి, నిడుబ్రోలు, పొన్నూరు (మండలం), గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ పిన్ కోడ్-522124.
3.	వ్యక్తిగత హామీదారుకు సంబంధించి దివాలా ప్రారంభ తేది.	**04-03-2024**
4.	NCLT వెబ్‌సైట్‌లో ఆర్డరు అప్‌లోడ్ చేయబడింది	**06-03-2024**
5.	రిజల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరిస్తున్న దివాలా నిపుణుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నెం.	**కృష్ణమోహన్ గోళ్ళమూడి, రిజిష్టర్డు నెం.IBBI/IPA-003/IP-N000161 2018-19/11952**
6.	రిజల్యూషన్ ప్రొఫెషనల్‌తో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుటకు ఉపయోగించే చిరునామా మరియు ఇ-మెయిల్	ఎఫ్.ఎఫ్-26, రాఘవరత్న టవర్స్, చిరాగ్ అలీ లేన్, అబిడ్స్, హైదరాబాద్-500 001. ఇ-మెయిల్ : iirp.pg2cd@gmail.com
7.	క్లయిమ్‌లు సమర్పణకు చివరి తేది.	**30-03-2024**

శ్రీమతి నన్నపనేని చిట్టెమ్మ యొక్క రుణదాతలు తమ క్లెయిమ్‌లను రుజువులతో సహా 30 మార్చి 2024న లేదా అంతకు ముందుగాని వరుస నెం.6లో ఇచ్చిన చిరునామాలోని రిజల్యూషన్ ప్రొఫెషనల్‌కి సమర్పించవలసిందిగా కోరుతున్నారు. రుణదాత ఎలక్ట్రానిక్ లేదా రిజిష్టర్డ్ పోస్టు లేదా స్పీడు పోస్టు లేదా కొరియర్ ద్వారా తమ క్లయిమ్‌లను సమర్పించవచ్చు.
క్లెయిమ్ (ఫారం-బి) IBBI వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. లింక్ http://ibbi.gov.in/downloads/forms under Insolvency and Bankruptcy Board of India (Insolvency Resolution Process for Personal Guarantors to Corporate Debtors) Regulations 2019.
క్లయిమ్ యొక్క తప్పుడు లేదా తప్పుదారి పట్టించే రుజువులను సమర్పిస్తే జరిమానాలు మరియు జైలు శిక్ష విధించబడుతుంది.

తేది. : 09-03-2024 — సం/- కృష్ణమోహన్ గోళ్ళమూడి,
ప్రదేశం : హైదరాబాద్ — రిజిష్టర్డు నెం.IBBI/IPA-003/IP-N000161/2018-19/11952

బహిరంగ ప్రకటన
(ఇన్ సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసి కోడ్, 2016లోని సెక్షన్ 102 క్రింద)
మెసర్స్ ప్రిస్మాక్ బయోటెక్నిక్స్ లిమిటెడ్ - కార్పోరేట్ రుణగ్రహీతకు వ్యక్తిగత హామీదారు-శ్రీ నన్నపనేని అన్నారావు రుణదాతలకు గమనిక

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా గౌరవనీయ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ వారు **మెసర్స్ ప్రిస్మాక్ బయోటెక్నిక్స్ లిమిటెడ్** కార్పోరేట్ రుణగ్రహీతకు వ్యక్తిగత హామీదారు **శ్రీ నన్నపనేని అన్నారావు S/o.శ్రీ వెంకట సుబ్బారావు గారి**పై దివాలా తీర్మాన ప్రక్రియ ప్రారంభించుటకు నెం. CP(IB)/337/95/HDB/2022 నందు **4 మార్చి 2024** తేదీన ఆర్డర్స్ జారీచేయడమైనది.

సంబంధిత వివరములు

1.	కార్పోరేట్ రుణగ్రహీత అనగా మెసర్స్ ప్రిస్మాక్ బయోటెక్నిక్స్ లిమిటెడ్‌కు వ్యక్తిగత హామీదారు పేర్లు	**శ్రీ నన్నపనేని అన్నారావు S/o. శ్రీ వెంకట సుబ్బారావు**
2.	వ్యక్తిగత హామీదారు యొక్క చిరునామా	డోర్ నెం. 9-1-12, వినాయక వీధి, నిడుబ్రోలు, పొన్నూరు (మండలం), గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ పిన్ కోడ్-522124.
3.	వ్యక్తిగత హామీదారుకు సంబంధించి దివాలా ప్రారంభ తేది.	**04-03-2024**
4.	NCLT వెబ్‌సైట్‌లో ఆర్డరు అప్‌లోడ్ చేయబడింది	**07-03-2024**
5.	రిజల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరిస్తున్న దివాలా నిపుణుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నెం.	**కృష్ణమోహన్ గోళ్ళమూడి, రిజిష్టర్డు నెం.IBBI/IPA-003/IP-N000161 2018-19/11952**
6.	రిజల్యూషన్ ప్రొఫెషనల్‌తో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుటకు ఉపయోగించే చిరునామా మరియు ఇ-మెయిల్	ఎఫ్.ఎఫ్-26, రాఘవరత్న టవర్స్, చిరాగ్ అలీ లేన్, అబిడ్స్, హైదరాబాద్-500 001. ఇ-మెయిల్ : iirp.pg2cd@gmail.com
7.	క్లయిమ్‌లు సమర్పణకు చివరి తేది.	**30-03-2024**

శ్రీ నన్నపనేని అన్నారావు యొక్క రుణదాతలు తమ క్లెయిమ్‌లను రుజువులతో సహా 30 మార్చి 2024న లేదా అంతకు ముందుగాని వరుస నెం.6లో ఇచ్చిన చిరునామాలోని రిజల్యూషన్ ప్రొఫెషనల్‌కి సమర్పించవలసిందిగా కోరుతున్నారు. రుణదాత ఎలక్ట్రానిక్ లేదా రిజిష్టర్డ్ పోస్టు లేదా స్పీడు పోస్టు లేదా కొరియర్ ద్వారా తమ క్లయిమ్‌లను సమర్పించవచ్చు.
క్లెయిమ్ (ఫారం-బి) IBBI వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. లింక్ http://ibbi.gov.in/downloads/forms under Insolvency and Bankruptcy Board of India (Insolvency Resolution Process for Personal Guarantors to Corporate Debtors) Regulations 2019.
క్లయిమ్ యొక్క తప్పుడు లేదా తప్పుదారి పట్టించే రుజువులను సమర్పిస్తే జరిమానాలు మరియు జైలు శిక్ష విధించబడుతుంది.

తేది. : 09-03-2024 — సం/- కృష్ణమోహన్ గోళ్ళమూడి,
ప్రదేశం : హైదరాబాద్ — రిజిష్టర్డు నెం.IBBI/IPA-003/IP-N000161/2018-19/11952

బహిరంగ ప్రకటన
(ఇన్ సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసి కోడ్, 2016లోని సెక్షన్ 102 క్రింద)
మెసర్స్ ప్రిస్మాక్ బయోటెక్నిక్స్ లిమిటెడ్ - కార్పోరేట్ రుణగ్రహీతకు వ్యక్తిగత హామీదారు-శ్రీమతి నన్నపనేని లీలా కమల కుమారి రుణదాతలకు గమనిక

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా గౌరవనీయ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ వారు **మెసర్స్ ప్రిస్మాక్ బయోటెక్నిక్స్ లిమిటెడ్** కార్పోరేట్ రుణగ్రహీతకు వ్యక్తిగత హామీదారు **శ్రీమతి నన్నపనేని లీలా కమల కుమారి W/o.శ్రీ నన్నపనేని అంకప్ప చౌదరి గారి**పై దివాలా తీర్మాన ప్రక్రియ ప్రారంభించుటకు నెం. CP(IB)/329/95/HDB/2022 నందు **4 మార్చి 2024** తేదీన ఆర్డర్స్ జారీచేయడమైనది.

సంబంధిత వివరములు

1.	కార్పోరేట్ రుణగ్రహీత అనగా మెసర్స్ ప్రిస్మాక్ బయోటెక్నిక్స్ లిమిటెడ్‌కు వ్యక్తిగత హామీదారు పేర్లు	**శ్రీమతి నన్నపనేని లీలా కమల కుమారి W/o.శ్రీ నన్నపనేని అంకప్ప చౌదరి**
2.	వ్యక్తిగత హామీదారు యొక్క చిరునామా	డోర్ నెం. 9-1-12, వినాయక వీధి, నిడుబ్రోలు, పొన్నూరు (మండలం), గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ పిన్ కోడ్-522124.
3.	వ్యక్తిగత హామీదారుకు సంబంధించి దివాలా ప్రారంభ తేది.	**04-03-2024**
4.	NCLT వెబ్‌సైట్‌లో ఆర్డరు అప్‌లోడ్ చేయబడింది	**06-03-2024**
5.	రిజల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరిస్తున్న దివాలా నిపుణుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నెం.	**కృష్ణమోహన్ గోళ్ళమూడి, రిజిష్టర్డు నెం.IBBI/IPA-003/IP-N000161 2018-19/11952**
6.	రిజల్యూషన్ ప్రొఫెషనల్‌తో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుటకు ఉపయోగించే చిరునామా మరియు ఇ-మెయిల్	ఎఫ్.ఎఫ్-26, రాఘవరత్న టవర్స్, చిరాగ్ అలీ లేన్, అబిడ్స్, హైదరాబాద్-500 001. ఇ-మెయిల్ : iirp.pg2cd@gmail.com
7.	క్లయిమ్‌లు సమర్పణకు చివరి తేది.	**30-03-2024**

శ్రీమతి నన్నపనేని లీలా కమల కుమారి యొక్క రుణదాతలు తమ క్లెయిమ్‌లను రుజువులతో సహా 30 మార్చి 2024న లేదా అంతకు ముందుగాని వరుస నెం.6లో ఇచ్చిన చిరునామాలోని రిజల్యూషన్ ప్రొఫెషనల్‌కి సమర్పించవలసిందిగా కోరుతున్నారు. రుణదాత ఎలక్ట్రానిక్ లేదా రిజిష్టర్డ్ పోస్టు లేదా స్పీడు పోస్టు లేదా కొరియర్ ద్వారా తమ క్లయిమ్‌లను సమర్పించవచ్చు.
క్లెయిమ్ (ఫారం-బి) IBBI వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. లింక్ http://ibbi.gov.in/downloads/forms under Insolvency and Bankruptcy Board of India (Insolvency Resolution Process for Personal Guarantors to Corporate Debtors) Regulations 2019.
క్లయిమ్ యొక్క తప్పుడు లేదా తప్పుదారి పట్టించే రుజువులను సమర్పిస్తే జరిమానాలు మరియు జైలు శిక్ష విధించబడుతుంది.

తేది. : 09-03-2024 — సం/- కృష్ణమోహన్ గోళ్ళమూడి,
ప్రదేశం : హైదరాబాద్ — రిజిష్టర్డు నెం.IBBI/IPA-003/IP-N000161/2018-19/11952

బహిరంగ ప్రకటన
(ఇన్ సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసి కోడ్, 2016లోని సెక్షన్ 102 క్రింద)
మెసర్స్ ప్రిస్మాక్ బయోటెక్నిక్స్ లిమిటెడ్ - కార్పోరేట్ రుణగ్రహీతకు వ్యక్తిగత హామీదారు- శ్రీ నన్నపనేని అంకప్ప చౌదరి రుణదాతలకు గమనిక

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా గౌరవనీయ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ వారు **మెసర్స్ ప్రిస్మాక్ బయోటెక్నిక్స్ లిమిటెడ్** కార్పోరేట్ రుణగ్రహీతకు వ్యక్తిగత హామీదారు **శ్రీ నన్నపనేని అంకప్ప చౌదరి S/o.శ్రీ వెంకట సుబ్బారావు గారి**పై దివాలా తీర్మాన ప్రక్రియ ప్రారంభించుటకు నెం. CP(IB)/333/95/HDB/2022 నందు **4 మార్చి 2024** తేదీన ఆర్డర్స్ జారీచేయడమైనది.

సంబంధిత వివరములు

1.	కార్పోరేట్ రుణగ్రహీత అనగా మెసర్స్ ప్రిస్మాక్ బయోటెక్నిక్స్ లిమిటెడ్‌కు వ్యక్తిగత హామీదారు పేర్లు	**శ్రీ నన్నపనేని అంకప్ప చౌదరి S/o.శ్రీ వెంకట సుబ్బారావు**
2.	వ్యక్తిగత హామీదారు యొక్క చిరునామా	డోర్ నెం. 9-1-12, వినాయక వీధి, నిడుబ్రోలు, పొన్నూరు (మండలం), గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ పిన్ కోడ్-522124.
3.	వ్యక్తిగత హామీదారుకు సంబంధించి దివాలా ప్రారంభ తేది.	**04-03-2024**
4.	NCLT వెబ్‌సైట్‌లో ఆర్డరు అప్‌లోడ్ చేయబడింది	**06-03-2024**
5.	రిజల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరిస్తున్న దివాలా నిపుణుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నెం.	**కృష్ణమోహన్ గోళ్ళమూడి, రిజిష్టర్డు నెం.IBBI/IPA-003/IP-N000161 2018-19/11952**
6.	రిజల్యూషన్ ప్రొఫెషనల్‌తో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుటకు ఉపయోగించే చిరునామా మరియు ఇ-మెయిల్	ఎఫ్.ఎఫ్-26, రాఘవరత్న టవర్స్, చిరాగ్ అలీ లేన్, అబిడ్స్, హైదరాబాద్-500 001. ఇ-మెయిల్ : iirp.pg2cd@gmail.com
7.	క్లయిమ్‌లు సమర్పణకు చివరి తేది.	**30-03-2024**

శ్రీ నన్నపనేని అంకప్ప చౌదరి యొక్క రుణదాతలు తమ క్లెయిమ్‌లను రుజువులతో సహా 30 మార్చి 2024న లేదా అంతకు ముందుగాని వరుస నెం.6లో ఇచ్చిన చిరునామాలోని రిజల్యూషన్ ప్రొఫెషనల్‌కి సమర్పించవలసిందిగా కోరుతున్నారు. రుణదాత ఎలక్ట్రానిక్ లేదా రిజిష్టర్డ్ పోస్టు లేదా స్పీడు పోస్టు లేదా కొరియర్ ద్వారా తమ క్లయిమ్‌లను సమర్పించవచ్చు.
క్లెయిమ్ (ఫారం-బి) IBBI వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. లింక్ http://ibbi.gov.in/downloads/forms under Insolvency and Bankruptcy Board of India (Insolvency Resolution Process for Personal Guarantors to Corporate Debtors) Regulations 2019.
క్లయిమ్ యొక్క తప్పుడు లేదా తప్పుదారి పట్టించే రుజువులను సమర్పిస్తే జరిమానాలు మరియు జైలు శిక్ష విధించబడుతుంది.

తేది. : 09-03-2024 — సం/- కృష్ణమోహన్ గోళ్ళమూడి,
ప్రదేశం : హైదరాబాద్ — రిజిష్టర్డు నెం.IBBI/IPA-003/IP-N000161/2018-19/11952

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

ఛాయాచిత్ర ప్రదర్శనను ప్రారంభించిన కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట : ప్రముఖ శైవ క్షేత్రమైన కోటప్పకొండ తిరునాళ్ళ సందర్భంగా ప్రభుత్వ శాఖలకు సంబంధించి పలు స్టాళ్లను జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి, జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లు ప్రారంభించారు. కోటప్ప కొండ తిరునాళ్ళ ప్రాంగణంలో సందర్శించే భక్తులు కోసం, ప్రజలు తెలుసుకునేలా కోటప్పకొండ తిరునాళ్ల సమాచారం, ఫోటోలు, డీఆర్‌డీఏకు సంబంధిం చిన చిత్రాలను, వారు తయారు చేసిన వస్తువులను ప్రదర్శనగా పెట్టారు. పల్నాడు ప్రాంతంలో పంటలు పండించడం, వాటి వస్తువులను ఉత్పత్తి చేయడం వంటివి ఎన్నో చూపర్లను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ బాలు నాయక్, ఏపీఆర్వో రవి కుమార్, ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మార్మోగిన శివనామ స్మరణ

విశాలాంధ్ర-దుర్గి: మహాశివరాత్రి పురస్కరించుకుని మండల కేంద్రమైన దుర్గి, అడిగొప్పల, ధర్మవరం, తేరాల గ్రామాలోని శివాలయాలు శుక్రవారం భక్తులతో శివనామ స్మరణ మారుమ్రోగింది. దీనిలో భాగంగా దుర్గి బుగ్గవాగు రిజర్వాయర్ ఒడ్డున వేంచేసియున్న శ్రీ బుగ్గమల్లేశ్వరస్వామి దేవస్థానం వద్దకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు కుటుంబ సమేతంగా తరలివచ్చారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల సౌకర్యార్థం దాతలు దుర్గి నుంచి దేవస్థానం వరకు ట్రాక్టర్లు, ఆటోలు ద్వారా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారు. దేవస్థానం వారు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవస్థానం ప్రాంగణంలో చేపట్టిన భజన కార్యక్రమాలు భక్తులను ఆధ్యాత్మిక చింతన వైపు నడిపించాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను ఆలయ కమిటీ పర్యవేక్షించారు.

విశాలాంధ్ర-రెంటచింతల: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని కృష్ణానది పరివాహక ప్రాంతంలో మహదేవుడు కొలువైన కోవెలలు ప్రత్యేకంగా ముస్తాబై అభిషేక ప్రియుడిని ప్రసన్నం చేసుకోవడానికి భక్తులు విశేషంగా తరలి రావడంతో భక్తుల శివనామస్మరణలతో ప్రతి ఊరు ఇల కైలాసమే అయ్యింది. కృష్ణానది తీరాన ఉన్న పురాణ ప్రాశస్త్య ప్రాచీన సత్రశాల శైవక్షేత్రం భక్తుల పంచాక్షరి మంత్ర పఠన ప్రతిధ్వనులతో భక్తజన సందోహ భక్తిపారవశ్యంతో ఆధ్యాత్మిక ఘురిగా మారింది. వేకువజామునసే భక్తులు శివపూజకు సత్రశాల చేరుకుని సమీప పవిత్ర కృష్ణా నదిలో పుణ్యస్నానాలాచరించారు. గంగా భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దివ్యతేజాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు చేశారు. ఆలయ ఆవరణలో ముత్యాలప్రభలో అలంకరించిన కల్యాణవేదికపై వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ నిర్వహించిన శివపార్వతిల కల్యాణోత్సవాన్ని భక్తులు కనులారా తిలకించి తరించారు. మల్లేశ్వర స్వామిని దర్శించుకున్న ప్రముఖులలో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి తదితరులున్నారు.

మహిళల అభ్యున్నతితోనే సమాజాభివృద్ధి

విశాలాంధ్ర-పెదనందిపాడు : మహిళల అభ్యున్నతితోనే సమాజాభివృద్ధి సాధ్యమని, అన్ని రంగాలలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలని, మహిళల భాగస్వామ్యం రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో పెరగాలని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక శాఖా గ్రంథాలయంలో మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ నిర్వహకురాలు పి.సుభాషిని పూలదండలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ప్రపంచవ్యాప్తంగా నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. మహిళ లకు సమాన అవకాశాలు కల్పించి, వారి అభ్యున్నతికి ప్రతిఒక్కరు కృషి చేయా లని తెలిపారు. మహిళలు, బాలికల పట్ల కుటుంబసభ్యుల ఆలోచన విధానంలో మార్పు రావాలని సూచించారు. మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, గృహహింస, అక్రమ రవాణా వంటి అకృత్యాలను నివారించడానికి చట్టాలను పటిష్టంగా రూపొందించి అమలు చేయాలని తెలిపారు. దీనమ్మ, సుగుణమ్మ, శివయ్య పాల్గొన్నారు.

నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నేటి సమాజంలో మహిళలు వంట గదికి పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్) ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జీజీహెచ్‌లోని శుశ్రుత హాలులో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో సగభాగమైన మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నట్లు తెలిపారు. మహిళలు అన్నింటా సమానమని చాటి చెప్పేల విధులను నిర్వర్తిస్తున్నారని ఆయన చెప్పారు. ఆసుపత్రిలో రోగులకు సేవలు అందించడంలో నర్సింగ్ సిబ్బంది ఎంతో కృషి చేస్తున్నారని, వైద్యులతో పాటు నర్సింగ్ సిబ్బంది రోగుల ప్రాణాలను కాపాడే విషయంలో శ్రద్ధ తీసుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్, నర్సింగ్ సూపరింటెండెంట్లు ఆషా సజని, గంగమ్మ, సమీన బేగం, సీహెచ్ కిరణ్మయి, పి. పద్మ, సీహెచ్ కమల కుమారి, గ్లేడిస్ వయోల, ఇందిరాదేవి, పాల్గొన్నారు.

మల్లేశ్వరస్వామి దర్శనంలో పెమ్మసాని

విశాలాంధ్ర-పెదకాకాని: శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పెదకాకాని మల్లేశ్వర స్వామిని, క్వారీలో బాలకొటేశ్వర స్వామి దేవాలయాలను టీడీపీ నాయకులు డా.పెమ్మసాని చంద్రశేఖర్ శుక్రవారం దర్శించుకున్నారు. తొలుత పెదకాకాని దేవాలయంలోని మల్లికార్జున స్వామి గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేద పండితులు ఆశీర్వచనాలు అందిం చారు. పిదప స్వామి ప్రసాదాలను స్వయంగా భక్తులకు అందజేశారు. క్వారీలో కొలువైయున్న బాల కోటేశ్వర స్వామి దేవాలయాన్ని కూడా దర్శించారు. నారాకోడూరు, సుద్దపల్లికి చెందిన పలు ప్రభలకు డా.పెమ్మసాని కొబ్బరికాయలు కొట్టారు. టీడీపీ, జనసేన నాయకులు పెమ్మసానిని కలిసి ప్రభల వివరాలను తెలియజేశారు.

కుల నిర్మూలనతోనే మహిళలకు విముక్తి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : భారతదేశంలో కుల నిర్మూలనతోనే మహిళలకు విముక్తి సాధ్యమని మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్య వరప్రసాద్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక బ్రాడీపేటలోని కొరటాల భవన్ నందు వీసీకె పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు కె.జయసుధ ఆధ్వర్యంలో ప్రత్యేక సభ శుక్రవారం జరిగింది. డొక్కా మాణిక్య వర ప్రసాద్ మాట్లాడుతూ మన దేశంలో మహిళల విముక్తి కోసం ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సమగ్ర అధ్యయనం చేసి పార్లమెంట్‌లో హిందూ కోడ్ బిల్లు కోసం తన న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారని పేర్కొన్నారు. మహిళలు తమ స్వశక్తితో పోరాడి తమ సమస్యలను తామే పరిష్కరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీసీకె పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్‌జె విద్యాసాగర్, ఉగ్గం సాంబశివరావు, పీవీ రమణయ్య, అంబేద్కర్, పిల్లి సుజాత, వేంపాటి విజయలక్ష్మీ, డాక్టర్ ఎస్. అంజయ్య, రిటైర్డ్ ప్రొఫెసర్ కె.ఏబేలు పాల్గొన్నారు.

శివనామస్మరణతో మార్మోగిన కోటప్పకొండ

- త్రికోటేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, పలువురు అధికారులు
- లక్షలాదిగా తరలివచ్చిన భక్తులతో జనసంద్రమైన కోటప్పకొండ

విశాలాంధ్ర-నరసరావుపేట : కోరిన కోరికలు తీర్చే స్వామిగా ప్రసిద్ధికెక్కిన కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామిని మహాశివరాత్రి సందర్భంగా దర్శించుకునేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి లక్షలాదిగా భక్తులు తరలివచ్చారు. దీంతో కోటప్ప కొండ జనసంద్రమై శివనామస్మరణలతో మార్మోగింది. రైతుల పండుగగా గుర్తింపు పొందిన కోటప్పకొండ తిరునాళ్లకు గ్రామాల నుంచి రైతులు, గ్రామస్తులు పెద్దఎత్తున విద్యుత్ ప్రబలను నిర్మించి కొండకు తీసుకువచ్చారు. ప్రబల విద్యుత్ కాంతుల వెలుగులలో, సంగీత విభావరులతో, సాంస్కృతిక కార్యక్రమాలతో కొండ దిగువ ప్రాంతంలో శివరాత్రి శోభ వెల్లి విరిసింది. రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, మురుగుడు హనుమంతరావు, వేంపాడ చిరంజీవి, మర్రి రాజశేఖర్, ఎమ్మెల్యేలు అనిల్ కుమార్ యాదవ్, మద్దాలి గిరిధర్, మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు, నరసరావుపేట టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ అరవింద్ బాబుతోపాటు రేంజ్ ఐజి బాలరాజు, జిల్లా కలెక్టర్ శివశంకర్, జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, డీఎస్పీ వర్మతోపాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు త్రికోటి స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ శివ శంకర్, ఎస్పీ రవి శంకర్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిలు గత నాలుగు రోజులుగా కోటప్పకొండ తిరునాళ్ల ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షిస్తు న్నారు. సుదూర ప్రాంతాల నుంచి కోటప్ప కొండకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా, పార్కింగ్ ఏర్పాట్లు, మంచినీటితో పాటు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారిని దర్శించుకునేందుకు తగని ఏర్పాట్లను చేశారు. నరసరావు పేట నుంచి కోటప్పకొండకు, కొండ దిగువ నుంచి పైకి వెళ్లేందుకు ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్టాండ్లను ఏర్పాటు చేసి, అక్కడినుంచి ప్రయాణికుల కోసం తిరుమల నుంచి, ఇతర బస్సు డిపోల నుంచి తెప్పించిన ప్రత్యేక బస్సులను నడుపుతున్నారు. కోటప్పకొండకు వచ్చిన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు కొండ దిగువ నుంచి ఆర్టీసీ బస్సుల్లోనే కొండపైకి ప్రయాణించి స్వామివారిని దర్శించుకున్నారు. దేవాలయ అధికారులు మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. దేవాలయం ఈవో శ్రీనివాసరెడ్డి, సిబ్బంది, భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆద్యంతం పర్యవేక్షించారు.

వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఉమెన్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక గుంటి ఆంజనేయ స్వామి దేవస్థానంలోని మండపం నందు వాసవి క్లబ్ వనిత వినుకొండ వారి ఆధ్వర్యంలో శుక్రవారం 20 సంవత్సరాల వేడుకలు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం మరియు ఉమెన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇంటర్నేషనల్ డైరెక్టర్ (మల్టిపుల్) శ్రీమతి ఖజ్జాయం విజయలక్ష్మి విచ్చేశారు. ఆత్మీయ అతిథిగా వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ కొలిశెట్టి శివ సుబ్రహ్మణ్యం విచ్చేసి నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్యఅతిథి విజయలక్ష్మి మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా వినుకొండలో వాసవి క్లబ్ వనిత ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించా మని ఈ 20 సంవత్సరాలలో సమాజంలో అవసరమైన పేదవారికి ఎన్నో రకాలుగా క్లబ్ సహాయ సహకారాలు అందించిందని ముమ్ముందు కూడా ఇంకా మరిన్ని ఉన్నతమైనటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహించాలని తెలియజేశారు. జిల్లా గవర్నర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మహి ళలు ముందుకు వచ్చి 20 సంవత్సరాలుగా క్లబ్బుల ద్వారా సమాజానికి సేవ చేయడం చాలా హర్షించదగ్గ విషయమని మహిళలు సమాజానికి మార్గదర్శ కులుగా మారాలని వారు అటు కుటుంబాన్ని ఇటు సమాజాన్ని ఉన్నతమైన ఆలోచనలతో తీర్చిదిద్దుతున్నారని అందులోనూ వనితా క్లబ్ వినుకొండకి అంతర్జాతీయ స్థాయి లోనే ఒక మంచి గుర్తింపు ఉందని దానిని అలాగే కొనసాగించాలని నూతన కోరుతూ నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించి శుభా కాంక్షలు తెలిపారు. నూతన కార్యవర్గం మాట్లాడుతూ వనిత క్లబ్ సీని యర్ సభ్యులు సహాయ సహకారాలతో వారి యొక్క అద్భుతమైన గైడెన్స్ తో 2024వ సంవత్స రంలో మంచి మంచి సేవా కార్యక్రమాలు నిర్వహించి క్లబ్బు యొక్క ప్రాధాన్యతను పెంచే విధంగా మా పూర్తి సహాయ సహకారాలు అందించి క్లబ్ ను ముందుకు తీసుకు వెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ సెక్రటరీ తవ్వా నాగమల్లేశ్వర రావు, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గుడిపాటి చంద్రశేఖర్, జిల్లా అడ్మిని స్ట్రేటివ్ వైస్ గవర్నర్ గజవల్లి నాగ పవన్ కుమార్, రీజియన్ చైర్మన్ పొత్తూరి రాము అసిస్టెంట్ వైస్ గవర్నర్లు మండవ వెంకట కిరణ్ కుమార్, జవ్వాజి సువర్ణలక్ష్మి, దేవతి వెంకట శైలజ, వాసవి క్లబ్ అధ్యక్షులు అచ్యుత మోహన్ రావు మరియు వాసవి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

రాజ్యాంగంలో మహిళలకు ప్రత్యేక హక్కులు

విశాలాంధ్ర-తాడికొండ : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగంలో మహిళ లకు ప్రత్యేక హక్కులు కల్పించబడ్డాయని బందర్ పోర్టు ఎండీ మేకతోటి దయాసాగర్ అన్నారు. తాడికొండ సొసైటీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. దయాసాగర్ మాట్లాడారు. భారత రాజ్యాంగంలో మహిళల కోసం విద్య, వారసత్వ, సమాన, ఆస్తి హక్కులు కల్పించబడ్డాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 31 లక్షల మంది మహిళల పేరు మీద ఇళ్ల పట్టాలను రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ పథకాల గురించి వివరిం చారు. మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం బెజ్జం సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. మండల ఉపాధ్యక్షులు రెడ్డి త్రివేణి, సర్పంచ్ తోకల సరోజినీ నరసింహారావు, జొన్నలగడ్డ సర్పంచ్ మబ్బు శిరీష, నిడుముక్కల సర్పంచ్ మాదాసు రత్నకుమారి, పలువురు ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తాడేపల్లిలో వృధాగా కృష్ణా జలాలు

విశాలాంధ్ర-తాడేపల్లి : తాడేపల్లి పరిధి నులకపేటలోని సుందరయ్య కాలనీ, రేల్వే బ్రిడ్జి సమీపంలో కృష్ణావాటర్ తరలించే వాటర్ పైపు నుంచి నీరువృధాగా పోతుందని స్థానికులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. తాడేపల్లి ప్రకాశం బ్యారేజీ వద్ద నుంచి తెనాలి పట్టణానికి సరఫరా అయ్యే త్రాగునీటి ప్రధాన పైపులైన్లు నులకపేటలో కొన్ని సంవత్సరాల క్రితం పగిలి పోయాయి. సమస్యను స్థానికులు అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినప్పటికీ అధికారుల్లో చలనం రాలేదు. మొక్కుబడిగా అధికారులు చూసి వెళ్లిపోయినట్లు స్థానికులు తెలిపారు. కాగా ఇప్పటివరకు పగిలిన పైపు సమీపంలోని మురికి కాలువలో ఉండేదని, ఇటీవల కార్పొరేషన్ సిబ్బంది కాలువలను శుభ్రం చేసే క్రమంలో కాలువలో ఉన్న పైపు లైనుని బయటకు తీసి రోడ్డుపై వదిలేసారని తెలిపారు. పగిలిన పైపులైను వలన అటు ప్రజలకు అందాల్సిన త్రాగునీరు వృధాకావడంతో పాటు సమీపంలో నివసించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు పరిశీలించి సమస్యను పరిష్కరించాలని వారు వేడుకుంటున్నారు.

దోమలు ప్రజారోగ్యానికి ప్రధమ శత్రువులు

విశాలాంధ్ర-తెనాలి : పట్టణంలోని బుర్రిపాలెం రోడ్డులో గల బీసీ కాలనీలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. గృహాల లోపల ఉండే గృహోపకరణాలలో నీటి నిల్వలను వారానికి ఒకసారి తప్పక తీసివేయాలని ప్రత్యేకంగా మహిళలకు విజ్ఞప్తి చేశారు. నీటి నిల్వలపై మూతలు పెట్టుకొని ఉంచుకోవా లని, ఇంటిలోనూ ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రత పాటించాలని అన్నారు. నీటి నిల్వలు లేకుండా ఉండటం వలన దోమలు గుడ్లు పెట్టకుండ దోమల సంతతి తగ్గి దోమల ద్వారా వ్యాపించే మలే రియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు, జికా వైరస్ వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉంటాయని తెలిపారు. సచివాలయ సిబ్బందితో కలిసి అవగా హన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో యూఎల్‌బీ ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్ర మౌళి, తెనాలి పట్టణ మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీకంత ఉమాకాంత్, ఆరోగ్య పర్యవేక్షకులు దీపాల శ్రీనివాసరావు, బండారు మల్లేశ్వరరావు, దాసరి శివ నాగమల్లేశ్వరరావు, ఆరోగ్య కార్యకర్తలు షేక్ రషీద్, షేక్ నవీద్ తదితరులు పాల్గొన్నారు.

కుట్టుమిషన్లు పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా తాడేపల్లి పట్టణం, తాడేపల్లి రూరల్ మండలంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం సర్టిఫికెట్లు, కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు కుట్టుమిషన్లు అందుకున్న లబ్దిదారులు ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారితకు కృషి చేస్తున్న జగన్

విశాలాంధ్ర-సత్తెనపల్లి: మహిళా సాధికారితను మాటల్లో కాకుండా ఆచరణలో పెట్టి అన్ని సంక్షేమ పథకాలు మహిళలకందిస్తూ...వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విశేషంగా కృషిచేస్తున్నారని రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు అన్నారు. శుక్రవారం నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిం చారు. పల్నాడు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు డా.గీతా హసంతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని పట్టణ జేసీఎస్ ఇన్‌చార్జి కొణతం స్వాతి నిర్వహించారు. కార్యక్రమంలో ముప్పాళ్ల ఎంపీపీ పద్మ, సత్తెనపల్లి, రాజుపాలెం, ముప్పాళ్ల మండలాల జెడ్పీటీసీ సభ్యులు సంకటి నాగేశ్వరమ్మ, సునీతారెడ్డి, స్పెషాలిటీ వైద్యశాల నిర్వాహకులు డా.షకీలా శ్రీధర్‌రెడ్డి, బార్ కౌన్సిల్ సభ్యులు మాదవి రెడ్డి, రాఘవేంద్ర బాలకుటీర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

శివనామస్మరణతో మార్మోగిన క్వారీ

విశాలాంధ్ర-చేబ్రోలు: మహాశివరాత్రి సందర్భంగా శ్రీ బాల కోటేశ్వరస్వామి ఆలయం శివనామ స్మరణతో మార్మోగింది. మండల పరిధిలోని వడ్లమూడి పంచాయతీ పరిధిలోని క్వారీలో వేంచేసి ఉన్న శ్రీ బాల కోటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం హర హర మహా దేవ.. శంభో శంకర.. అంటు భక్తులు చేసిన శివనామ స్మరణతో ఆలయం మార్మోగింది. మహాశివరాత్రి రోజు జిల్లా నలు మూలల నుంచి భక్తులు క్వారీకి వచ్చి తమ మొక్కుబడులు చెల్లించుకోంటారు. ప్రతి సంవత్సరం భక్తులు అధిక సంఖ్యలో క్వారీ శ్రీ బాల కోటేశ్వర స్వామిని దర్శించుకోనుటకు వావటంతో దేవాదాయశాఖ అధికారులు ముందస్తుగా ఏర్పాట్లు చేశారు. స్వామి వారిని దర్శించుకోనుటకు వచ్చే విఐపీలకు, భక్తులకు ఇబ్బంది కలుగ కుండా ముందస్తుగా నే క్యూలైన్‌లు ఏర్పాటు చేశారు. కొందరు భక్తులు ఆలయ చుట్టు ప్రక్కల అన్నదానం, ప్రసాదలు ఉచితంగా అందించారు. క్వారీ ఆలయం వద్ద కు గొడవర్రు, గుండవరం, నారాకోడూరు, చేబ్రోలు, వడ్లమూడి, సుద్దపల్లి, వేజండ్ల, విద్యుత్ ప్రభలు వచ్చాయి. స్వామివారిని జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు దర్శించుకున్నారు.

మిత్ర సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : మహిళలు తమ హక్కులను గుర్తించి మహిళా సమానత్వం, సాధికారత, సామాజిక మార్పుపై అవగాహనతోపాటు వీటి సాధన కోసం ఉద్యమించాల్సిన కర్తవ్యాన్ని గుర్తు చేసుకునే రోజు అని మిత్ర సర్వీసెస్ సభ్యులు అన్నారు. శుక్రవారం రైతు బజార్ ఎదురుగా ఉన్న మాతృమూర్తి మదర్ దెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎన్‌ఆర్‌టీ సెంటర్లో ప్రశాంతి వృద్ధాశ్రమ నిర్వాహకురాలు షేక్ అమీనా, కౌన్సిలర్ షేక్ సుభాని మిరాబిలను ఘనంగా సన్మానం చేశారు. ఆ తదుపరి మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలు, పలు సామాజిక సంస్థలు వివిధ సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ రంగాలలో మహిళలు సాధించిన విజయాలను గుర్తించి, వారిని గౌరవించుకోవడం ఆనవాయితీగా వస్తోందని అన్నారు. కార్యక్రమంలో మిత్ర సర్వీస్ సొసైటీ అధ్యక్షులు కొండ్రముట్ల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు బి.శ్రీను నాయక్, కోశాధికారి గుంజి బాలసుబ్రమణ్యం, విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు తుర్లపాటి వెంకట నగేష్, ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా కన్వీనర్ షేక్ సుభాని, పాలపర్తి శ్రీనివాసరావు, బి.రాంబాబు నాయక్, దేవర డేవిడ్, కె.వాగ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

'కలలకు రెక్కలు' పథకంపై హర్షం

విశాలాంధ్ర-మంగళగిరి: సాధికారత దిశగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మరో కీలక ముందడుగు వేశారని మాజీ మున్సిపల్ చైర్మన్ కొయ్యగూర మహాలక్ష్మి పేర్కొన్నారు. టీడీపీ-జనసేన ప్రభుత్వంలో 'కలలకు రెక్కలు' పథకం ప్రారంభమవుతుందని కర్నూలు జిల్లాలోని పత్తికొండలో నారా భువనేశ్వరి వెల్లడించడం పట్ల మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో శుక్రవారం 'కలలకు రెక్కలు' పోస్టర్ ఆవిష్కరించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ కొయ్యగూర మహాలక్ష్మి, నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, మహిళ కార్యదర్శి వింజమూరి ఆషాబాల తదితరులు పాల్గొన్నారు.

నాసిరకం రోడ్డు నాణ్యతకు తిలోదకాలు

విశాలాంధ్ర-మంగళగిరి: సుమారు రూ.13 కోట్లతో నిర్మించిన మంగళగిరి పట్టణ గౌతమ బుద్ధ రోడ్డు నాణ్యతకు తిలోదకాలు ఇస్తూ నాసిరకం రోడ్డును నిర్మించాలని టీడిపి జిల్లా కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు ఆరోపించారు. శుక్రవారం మంగళగిరి ఎన్‌ఆర్‌ఐ జంక్షన్ వద్ద గౌతమ్ బుద్ధ రోడ్డుపై టీడిపి జనసేన శ్రేణులు నిరసన తెలిపారు. పోతినేని మాట్లాడుతూ బినామీ కాంట్రాక్టర్లతో నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారని, భారీ అవినీతి జరిగిందని ఆరోపించారు. మరో రెండు నెలలో టీడిపి జనసేన ప్రభుత్వం వస్తుందని గౌతమ్ బుద్ధ రోడ్డు నిర్మాణంపై జ్యూడిషియల్ ఎంక్వయిరీ వేసి దర్యాప్తు చేపిస్తామని, అవినీతిలో భాగస్వాములైన వారిని జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకి దేవి, పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, రూరల్ అధ్యక్షుడు తోట పార్థసారథి, పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, మునగపాటి వెంకట మారుతీ రావు తదితరులు పాల్గొన్నారు.

రూ.3లక్షలు ఖరీదు చేసే స్మార్ట్ టీవీ అందజేత

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్)ఆసుపత్రి అభివృద్ధికి అనేకమంది దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారాన్ని అందించడం అభినందనీయమని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ చెప్పారు. జీజీహెచ్ న్యూరాలజీ విభాగానికి రూ. 3 లక్షలు ఖరీదు చేసే స్మార్ట్ టీవీని ఆర్‌కె స్కాన్ అధినేత డాక్టర్ రమణ కుమార్ అందజేశారు. డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఆర్‌కె స్కాన్ అధినేత డాక్టర్ రమణ కుమార్ ఆసుపత్రికి అన్ని విధాల సహకారం అందిస్తున్నారని తెలిపారు. పీజీ వైద్య విద్యార్థులకు అవసరమైన స్మార్ట్ టీవీ అందించడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. న్యూరాలజీ విభాగాన్ని పూర్తిగా మూడో అంతస్తుకు కేటాయించాలని కోరిన మేరకు కేటాయించడం జరిగిందన్నారు. మచిలీ పట్నం మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుందరాచారి మాట్లాడుతూ డాక్టర్ రమణ కుమార్ అందిస్తున్న సేవలు మరువలేమని కొనియాడారు. కార్యక్రమంలో డాక్టర్ అరుణ కుమార్, డాక్టర్ బిందు నర్మద తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్యపై నిర్లక్ష్యం చేసిన వైసీపీ ప్రభుత్వం

విశాలాంధ్ర-బొల్లాపల్లి : మండలంలో శ్రీ మన్నేపల్లి లక్ష్మీనరసింహ స్వామి వారి తిరుణాళ్ల సందర్భంగా శుక్రవారం గంగుపల్లి, మన్నేపల్లి తండాలలో శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మంచి నీటి సరఫరా ట్యాంకర్‌ను పల్నాడు జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు, మాజీ శాసన సభ్యులు మల్లికార్జునరావు ప్రారం భించారు. బొల్లాపల్లి మండలంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ అధికార వైసీపీ ప్రభుత్వం పరిష్కరించ కుండా నిర్లక్ష్యం చేసిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన వెంటనే వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజల తాగు, సాగునీటి కష్టాలు తీర్చబోతున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

మహాగుండమ్మలచే రుద్రహోమం మృత్యుంజయ హోమం

విశాలాంధ్ర-వినుకొండ : పట్టణ సమీపంలో ఉన్న సాయి బృందా వనం (చిన్న షిరిడి) నందు మహాశివ రాత్రి మహోత్సవంలో భాగంగా శాంతి ఆశ్రమం ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం గణపతి పూజ సాయి బాబా మూలవిరాట్ విగ్రహానికి అభిషేకములు రుద్రాభి షేకములు 9 గంటల నుండి దంపతులచే కుంకుమ పూజ కార్యక్ర మాలు జరిగాయి 10 గంటల నుండి 12:30 వరకు 9 మహాగుండమ్మ లచే రుద్రహోమం మృత్యుంజయ హోమం మహా పూర్ణాహుతి కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు సతీమణి లీలావతి మరియు మాజీ శాసన సభ్యులు మక్కెన మల్లికార్జునరావు పాల్గొని ప్రత్యేక పూజలు పూర్ణాహుతిలో పాల్గొన్నారు. మధ్యాహ్నం పదివేల మందికి భారీ అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహి ంచారు. కార్యక్రమంలో శాంతి ఆశ్రమ ట్రస్ట్ సభ్యులు పెండ్యాల. పుల్లారావు, ఖనిగండ్ల. రామకోటేశ్వరరావు, పెండ్యాల. మోహన్ రావు, పెండ్యాల. సురేష్, సాయి, పాల్గొన్నారు.

ఆర్టీసీ సిబ్బందికీ పులిహోర, వాటర్ బాటిల్స్ పంపిణీ



విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక గంగినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆర్టీసీ బస్ డ్రైవర్స్ కండక్టర్స్ సిబ్బందికి శ్రీశైలం త్రిపురాంతకం మానేపల్లి కోటప్పకొండ వెళ్లే డ్రైవర్లకు సిబ్బందికి అన్నం పులిహోర వాటర్ బాటిల్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్టీసీ డిఎం మేనేజర్ కోటేశ్వర నాయక్, శ్రీనివాసరెడ్డి, గంగినేని రాఘవ, సినీ నిర్మాత లగడపాటి శ్రీనివాసరావు, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పి.సాంబశివరావు పాల్గొని అన్నం పులిహోర వాటర్ బాటిల్స్ అలానే ఎండను తట్టుకునేలా వైట్ టోపీలు అందజేశారు. ఎం.సురేష్, వి.ప్రశాంత్, పాల్గొన్నారు.

ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య



విశాలాంధ్ర-నూజెండ్ల : మండలంలోని మతరాసుపాలెం పంచాయతీ రమనాలవారి పాలెంకు చెందిన కొత్తపల్లి అపర్ణకోమలి(20) గురు వారం సాయంత్రం ఇంట్లో చీరతో ఉరి వేసుకొని చనిపోయింది. ఆత్మ హత్యకు గల ప్రధాన కారణం భార్యాభర్తల మధ్య మనస్పర్థలు అని తెలుస్తుంది. మృతురాలికి ఐదు నెలల బాబు వున్నాడు. విషయం తెలుసుకున్న స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా ఎస్సై లక్ష్మీనారాయణ రెడ్డి ఘటన స్థలానికి వెళ్లి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్థానిక అంబేద్కర్ నగర్‌లో అగ్ని ప్రమాదం



విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక అంబేద్కర్ నగర్లో శుక్రవారం తెల్లవారు జామున రెండు గంటల సమయంలో అగ్నిప్రమాదం సంభవించి నాలుగు పూరి పాకలు దగ్ధమై. మూడు లక్షల విలువైన ఇంటి సామాన్లు బూడిద పాలైనట్లు. ఫైర్ అధికారి బి. నాగేశ్వరరావు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. సమాచారం మేరకు. అంబేద్కర్ నగర్లో నివసిస్తూ కాగితాలు వేరుకొని జీవించే. పగిడి నారాయణ ఇంటికి గుర్తుతెలియని వ్యక్తులు పాత కక్ష్యల నేపథ్యంలో నిప్పు పెట్టగా. ఆ ఇంటి తోపాటు పగిడి వెంకటేశ్వర్లు. పగిడి పులి వెంకటేశ్వర్లు. పి ఆంజనేయులు ఇళ్లకు మంటలు వ్యాపించి, ఇళ్లలో సామాన్లన్నీ బుగ్గి పాలయ్యాయి అన్నారు. వార్డ్ కౌన్సిలర్ నాగరాజు. సమాచారం ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఫైర్ అధికారి తెలిపారు. కాగా ఆ సమయంలో అగ్నిమాపక శకటం. కోటప్పకొండ తిరునాళ్ల వెళ్లిన కారణంగా హుటాహుటిన వాహనాన్ని రప్పించి మంటలు కాలనీకి వ్యాపించకుండా. మంటలు ఆర్పి వేసినట్లు ఆయన తెలిపారు.

టీడీపీ ముస్లిం మైనార్టీలను ఓటు బ్యాంక్‌గా చూస్తే.. వారికి పదవులిచ్చిన పార్టీ వైసీపీ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : టీడీపీ ప్రభుత్వం ముస్లిం, మైనార్టీలను ఓటు బ్యాంక్‌గా చూస్తే.. వారికి పదవులిచ్చి ఉన్నత స్థాయికి తీసుకెళ్ళిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి నూరి ఫాతిమా అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని 11వ డివిజన్ నుంచి జనసేన, టీడీపీ పార్టీని విడి నూరి ఫాతిమా ఆధ్వర్యంలో వైసీపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నూరి ఫాతిమా వారికి వైసీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నూరి ఫాతిమా మాట్లాడుతూ మైనార్టీలకు వైఎస్సార్‌సీపీ పెద్దపీట వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తులను ఆకట్టుకున్న పొట్టేళ్ల ప్రభ

విశాలాంధ్ర-పొన్నూరు: మహాశివరాత్రి పురస్కరించుకొని పొన్నూరు పట్టణం నుండి కట్టెంపూడి గ్రామంలోని సంగమేశ్వర స్వామి దేవస్థా నానికి పలు ప్రభలు పోటెత్తాయి. పొన్నూరు తెలగపాలెం చెందిన బోడి రామారావు 11 సంవత్సరాల నుండి చిన్న వయసులో ఉన్న పొట్టేలును తీసుకొని వచ్చి ప్రతి సంవత్సరం శివరాత్రికి ప్రభను తయారుచేసి మేళ తాళాలు, తప్పెట్లతో ప్రభను కట్టెంపూడిలో గల సంగమేశ్వర స్వామి గుడికి విద్యుత్ దీపాలతో అమర్చిన ప్రభను శుక్రవారం ఊరేగింపుగా తీసుకొని వెళ్లారు. బోడి సుబ్బారావు, ఆదిలక్ష్మి, శ్రీదేవి, ప్రియాంక, వెంకటేశ్వరరావు, లక్ష్మీప్రసన్న, మనోజ్ఞ, లక్ష్మీ మేఘన తదితరులు పాల్గొన్నారు.

పి.సుశీలకు డాక్టరేట్ ఇవ్వటం పట్ల హర్షం



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తెలుగు సినీ పరిశ్రమలో అద్భుత గాయని, గాన కోకిల పి.సుశీ లకు శ్రీ పద్మావతి మహిళా యూనివర్శిటీ వారు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయటంపట్ల అవగాహన మనమూ పాడుదాం! రండి! బృంద సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'మహిళల మాట-పాట' అనే కార్యక్రమం శుక్రవారం జరిగింది. పలువురు గాయనీ మణులు, రచయి త్రులు, సాహితీ వేత్తలు పి.సుశీల సేవలను ప్రశంసించారు.

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) : గురజాల

O.S. No. 20 / 2022

బిట్వీన్ :

పాటిబండ్ల అక్కయ్య ...వాది/పిటీషనర్

మరియు

యం/యస్.శ్రీ గాయత్రి థాల్ ఇన్‌డస్ట్రీ & 5 అదర్స్ ...ప్రతివాది/రెస్పాండెంట్

టు,

కొత్తమాసు వెంకట సుబ్బారావు, S/o.వేంకట రమణరావు, హిందు,వయస్సు:42సం॥లు, C/o.యం./ యస్ గాయత్రి థాల్ ఇన్‌డస్ట్రీ, దుర్గి గ్రామం మరియు మండలం, పల్నాడుజిల్లా.

పై నెంబరు దావాను వాది దాఖలుచేసి యున్నారు. సదరు దావాకు సంబంధించిన నోటీసులు శ్రీముఖులు ఎన్నిసార్లు పంపినను మీరు ఉద్దేశ్య పూర్వకంగా తీసుకొని యుండలేదు. కావున పైన తెలిపిన దావా మరియు IA No.343/2022 లో మీకు గల అక్షేపణలు తెలుపుకొనుటకు శ్రీకోర్టు వారు ది.14-03-2024వ తేదీన వాయిదా వేసి యున్నారు.సదరు వాయిదారోజు ఉ॥గం॥10:30 ని॥లకు మీరుగాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీకు గల అక్షేపణలు తెలుపుకొన గలరు, లేని లేనియెడల సదరు దావాను మీకు పరోక్షంగా తీర్మానించబడును. వాయిదా తేది :14-03-2024

శ్రీ కోట శ్రీనివాసరావు, వాది/పిటీషనర్ తరపు న్యాయవాది గురజాల, సెల్: 9866469668